అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
గురువారం 11 మే 2023

సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని ఆలుగామలో బుధవారం ఎస్ఐ వెంకట్ సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామం మొత్తం నిఘా నేత్రంలో ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలను, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గామాలలో అసాంఘిక శక్తులు కనిపిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



మద్యానికి బానిసై విద్యార్థి ఆత్మహత్య



తాంసి : మత్తడి వాగు ప్రాజెక్టులో పారా మెడికల్ విద్యార్థి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డాడి గ్రామానికి చెందిన ఇప్ప అక్షయ్(20) పారా మెడికల్ 2వ సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి మద్యానికి బానిసై కాలేజీకి వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్థాపానికి గురై మంగళవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఎంతకీ ఇంటికి రాకపోవంతో గ్రామంలో వెతికారు. స్నేహితులను అడిగినా ఆచూకీ లభించలేదు. బుధవారం మత్తడి వాగు ప్రాజెక్టులో శవమై తేలాడు. అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి వెంటనే కుటుంబీకులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు జాలర్లతో మృతదేహాన్ని బయటకు తీసి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఒక్కగానొక్క కొడుకు చదువుకొని ప్రయోజకుడు అవుతాడని కలలు కన్న తల్లిదండ్రులకు కన్నీరు మిగిలింది. తండ్రి ఇప్ప భూమన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లాల్ సింగ్ నాయక్ తెలిపారు.

పదిలో నిర్మల్‌కు అగ్రాసనం..!

- రాష్ట్రంలోనే మొదటి స్థానం కైవసం..99శాతం ఉత్తీర్ణత
- దిగజారిన ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల ఫలితాలు
- 30వ స్థానంలో నిలిచిన కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా

పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా ప్రభంజనం సృష్టించింది. రాష్ట్రంలోనే మొదటి స్థానం కైవసం చేసుకొని ఔరా అనిపించుకుంది. 99శాతం ఉత్తీర్ణతో రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించింది. మరోపక్క గతేడాది తొమ్మిదో స్థానంలో నిలిచిన ఆదిలాబాద్ జిల్లా ఈ సారి 19వ స్థానానికి దిగజారింది. ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాలు గతేడాది కంటే ఫలితాల స్థానంలో కొంత దిగజారాయి. ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలో రెండో స్థానం సాధించిన కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పదో తరగతి ఫలితాల్లో మాత్రం ఆ ప్రభావం చూపించలేకపోయింది. కిందటేడాది 32వ స్థానంలో నిలువగా ఈ ఏడాది రెండు స్థానాలు ఎగబాకడం గమనార్హం. 30వ స్థానంలో నిలిచి ఫలితాల్లో నిరాశ పర్చింది. అనేక మంది విద్యార్థులు 10జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. అనేక ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఆయా జిల్లాల స్థానాలు దిగజారినప్పటికీ మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించడం గమనార్హం. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 36,337మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31,959మంది విద్యార్థులు పాసయ్యారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్‌టౌన్

భవిష్యత్తుకు తొలి అడుగుగా భావించే పదో తరగతి ఫలితాల్లో ఉమ్మడి జిల్లా మిశ్రమ ఫలితాలు సాధించింది. నాలుగింటిలో నిర్మల్ జిల్లా పైచేయి సాధించగా.. మిగితా మూడు జిల్లాలు ఫలితాల్లో వెనుకబడ్డాయి. అయినప్పటికీ ఉత్తీర్ణత శాతంలో మాత్రం మెరుగ్గానే రాణించాయి. తొలి నుంచి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం, ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో అనేక మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. నిర్మల్ జిల్లా తప్పితే ఇంటర్‌లో మెరుగ్గా రాణించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు పదో తరగతి ఫలితాల్లో మాత్రం వెనుకబడ్డాయి. కిందటేడాది మాదిరిగానే నిర్మల్ జిల్లా పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చడం విశేషం.

ఉమ్మడి జిల్లాలో ఫలితాలు ఇలా

నిర్మల్ జిల్లాలో 9071మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 8980మంది పాసయ్యారు. 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 4442మంది పరీక్షలు రాయగా 4392మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 4629మంది పరీక్షలు రాయగా 4588మంది పాసయ్యారు. ఆదిలాబాద్ జిల్లాలో 10,562మంది పరీక్షలు రాయగా 9366మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 5240మంది పరీక్షలు రాయగా 4611మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 5322మంది పరీక్ష రాయగా 4755మంది పాసయ్యారు. 88.68శాతం ఉత్తీర్ణత సాధించారు. మంచిర్యాల జిల్లాలో 10,076మంది పరీక్షలు రాయగా 8552 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 5230మంది పరీక్షలు రాయగా 4336మంది పాసయ్యారు. బాలికలు 4846మంది పరీక్షలు రాయగా 4216మంది పాసయ్యారు. మొత్తం 84.87శాతం ఉత్తీర్ణత సాధించారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 6628మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 5061మంది పాసయ్యారు. 3047మంది పరీక్షలు రాయగా 2215మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 3581మంది పరీక్షలు రాయగా 2846మంది పాసయ్యారు. 76.36శాతం ఉత్తీర్ణత సాధించారు.

కప్పర్ల పాఠశాలలో విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు





సాయిరక్షిత్ | సుజిత | శ్రీహర్షిత

పది ఫలితాల్లో 'కృష్ణవేణి' హవా

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో కాగజ్‌నగర్‌లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పెద్దింటి సాయిరక్షిత్ 10/10 జీపీఏ సాధించి పాఠశాలలో టాపర్‌గా నిలిచాడు. గర్రెపల్లి వినయ్‌సాయి, మేకర్తి శ్రీ హర్షిత, దోమల సుజిత, వెంగళ నిత్య శ్రీ, కోటె సాయికృష్ణలు 9.8 జీపీఏ సాధించి రెండో స్థానంలో నిలిచారు. తనుకు సాయిదర్శన్, తాళ్లపల్లి గోవర్ధన్‌రెడ్డిలు 9.7, రేణికుంట్ల రోహిత్‌కుమార్, అయేషా అజ్మత్, బొడికెల శ్రీకర్‌లు 9.5, సామల మోక్షజ్ఞ, తగినెపల్లి దీక్షిత, ముంజంపల్లి అభిజ్ఞ 9.3, కొండ్ర లాస్య, కాంపెల్లి సిద్దార్థలు 9.2, జంగం అభిజ్ఞ మౌర్య, సామల శ్రీహితలు 9.0 జీపీఏ సాధించారు. మొత్తం 41 మంది విద్యార్థులు 8.0 జీపీఏ నుండి 10 జీపీఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సురవర్దన్ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.



వినయ్‌సాయి | నిత్యశ్రీ | సాయికృష్ణ

పదిలో 76.2 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - కాసిపేట



కొలిపాక రమ్య

మండలంలో పదో తరగతి ఫలితాల్లో 76.2 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలో మొత్తం 458 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 349 మంది పాసయ్యారు. పాఠశాలల వారీగా జడ్పీటీఎస్ కాసిపేటలో 77.78 శాతం, మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో 65.63 శాతం, జడ్పీఎస్ఎస్ దేవాపూర్ 61.9 శాతం, ఎజడ్పీఎస్ఎస్ లంబాడితాండ (ఎస్) 22.22, జడ్పీఎస్ఎస్ ధర్మారావుపేట ఇంగ్లీష్ మీడియం 70.59 శాతం, తెలుగు మీడియం 57.14 శాత, జడ్పీఎస్ఎస్ ముత్యంపల్లి 12.5 శాతం, దేవాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాల 50 శాతం, కేజీబీవీ పాఠశాల 73.53 శాతం, రేగులగూడ ఆశ్రమ పాఠశాల 12.5 శాతం, తెలంగాణ మోడల్ స్కూల్ 74.49 శాతం, టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ కాసిపేట 97.1 శాతం, దేవాపూర్ డీఏవీ ఓరియంట్ జ్ఞాన్ మందిర్ ఇంగ్లీష్ మీడియం 100 శాతం, తెలుగు మీడియం 93.33 శాతం ఫలితాలు సాధించారు. దేవాపూర్ డీఏవీ ఓరియంట్ జ్ఞాన్ మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సీహెచ్ అదిత్య, ఏ సాత్విక్, విద్యా సింగ్లో 10 గ్రేడ్ పాయింట్లు, తెలుగు మీడియంలో శివాణి 9.8 గ్రేడ్ సాధించారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ కాసిపేటలో సీహెచ్ శేషాద్రి, ఈ సంజయ్, ఎస్ చరణ్ 9.7 గ్రేడ్లు సాధించారు. కాసిపేట మోడల్ స్కూల్లో కొలిపాక రమ్య 9.3 గ్రేడ్ సాధించారు.

ఇతర జిల్లాలకు ఆదర్శంగా విద్యాశాఖ

కాగజ్‌నగర్: కుమురంభీం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ కోచింగ్ ఇతర జిల్లాలకు ఆదర్శమని స్కూల్ లీడర్షిప్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సురేష్ బాబు అన్నారు. కాగజ్‌నగర్ డివిజనల్ రిసోర్స్ సెంటర్‌లో నిర్వహిస్తోన్న పాలిసెట్ ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఉచిత కోచింగ్ సెంటర్ పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ ఏర్పర్చిన కోచింగ్ సెంటర్ రాష్ట్రంలోని మిగతా జిల్లాలలో నిర్వహించడానికి ప్రేరణగా ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం జీపీఏ 9పైన సాధించిన విద్యార్థులకు ఇంటర్నెట్ మెమోలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కటుకం మధుకర్, కో కన్వీనర్ మండల విద్యాశాఖ అధికారి గడ్డం భిక్షపతి, ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, మామిడాల శ్రీశైలం, తూడూరు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మామిడాల తిరుపతయ్య, దుర్గమ్మ, రాజ్‌కమలాకర్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

పదవ తరగతిలో కేజీబీవీ విద్యార్థుల ప్రభంజనం



పదవ తరగతి పరీక్షలలో కేజీబీవీ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతిలో మొత్తం 35 మంది విద్యార్థులకు 35 మంది ఉత్తీర్ణత సాధించారు. జి. ఆకాంక్ష 10 జీపీఏ, సిహెచ్.సరిత 9.8, ఎం.విజయలక్ష్మి 9.7, అక్షర 9.7, సీతా 9.7, జీ.మాదవీలత 9.7 జీపీఏ సాధించి ప్రతిభను చాటారు. తమ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గర్వకారణంగా ఉందని, వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తున్నామని ఎస్ఓ అపర్ణ తెలిపారు.

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-తాండూర్

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 7 ప్రభుత్వ పాఠశాలల నుండి 359 మంది విద్యార్థులు హాజరు కాగా 308 మంది విద్యార్థులు(86శాతం) ఉత్తీర్ణులైనట్టు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. తాండూర్ పాఠశాల నుండి 113 మంది విద్యార్థులకు గాను 36 మంది, జెడ్‌పిఎస్ఎస్ రేచిని పాఠశాల నుండి 72 మందికి 55 మంది, జెడ్‌పిఎస్ఎస్ అచ్చలాపూర్ పాఠశాల నుండి 29 నందికి 25 మంది, తరగళ్లపల్లి నుండి 27 మంది 21 మంది, తాండూర్ ఉర్దూ మీడియం పాఠశాల నుండి 10కి ముగ్గురు, కేజీబీవీ తాండూర్ నుండి 41 మందికి 36 మంది ఉత్తీర్ణులయ్యారు. మహాత్మ జ్యోతి బాపులే పాఠశాల నుండి 67 మందికి 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. అచ్చలాపూర్ నుండి సాయి చరణ్, జ్యోతిబాపూలే పాఠశాల నుండి హరి మాదవ్, యశ్వంత్ 9.7 జిపిఎ సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. రేచిని పాఠశాల నుండి ఈశ్వరీ 9.5 జీపీఏ సాధించి ద్వితీయ స్థానం సాధించింది. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ప్రేమలత, సత్యనారాయణ, ఎస్ఓ కవిత, బోధన సిబ్బంది అభినందనలు తెలిపారు.

మండల టాపర్‌గా మాదురి మల్లేశ్వరి

నవతెలంగాణ- తలమడుగు



భరంపూర్ గ్రామానికి చెందిన మాదురి మల్లేశ్వరి పదో తరగతిలో 9.7జిపిఎతో మండల టాపర్‌గా నిలిచింది. మొత్తంగా పదవ తరగతిలో బాలికలదే పైచేయిగా నిలిచింది. భరంపూర్‌లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండల కేంద్రానికి చెందిన ఆసం తరుణి, వైష్ణవి ఉమేరా 9.0జిపిఎ సాధించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. మండల టాపర్‌గా నిలిచిన మల్లేశ్వరిని మండల అధికారులు, నాయకులు అభినందించారు.

విద్యా భారతిలో అత్యున్నత ఫలితాలు

నవతెలంగాణ-తాండూర్



తాండూర్ విద్యా భారతి విద్యాసంస్థల్లో చదివిన పదవ తరగతి విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో తమ స్థానాన్ని పదిలం చేసుకున్నట్లు విద్యా భారతి విద్యాసంస్థల చైర్మన్ సురభి శరత్‌రావు తెలిపారు. అత్యధిక 10/10 జీపీఏ 100 శాతంఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థగా అభివర్ణించారు. బెల్లంపల్లి నియోజకవర్గస్థాయిలో నలుగురు విద్యార్థులకు 10/10 జీపీఏ రాగా అందులో ఇద్దరు విద్యార్థులు విద్యా భారతికి చెందిన సూరం అభినవ్, సాయి వర్ధన ఉన్నారు. 40కి పైగా విద్యార్థులు 9.0 నుండి 9.8 జీపీఏ సాధించినట్లు తెలియజేశారు. మొత్తంగా 107 విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, కారణమైన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-తాండూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి పరీక్షలలో బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు మరోసారి అద్భుత ఫలితాలు సాధించినట్లు డైరెక్టర్ రవి ప్రసాద్ తెలిపారు. ముల్కల సాయి వర్షిత 10/10ను సాధించి బెల్లంపల్లి మండల టాపర్‌గా నిలిచారన్నారు. అదేవిధంగా 9.0 నుండి 9.8 వరకు 9 మంది విద్యార్థులు, 8.0 నుండి 8.8 వరకు 20 మంది విద్యార్థులు, 7.0 నుండి 8.8 జిపి వరకు 20 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులను, ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులను అభినందించారు

నకిలీ విత్తనాలపై అవగాహన

చింతలమానేపల్లి: మండలంలోని రుద్రాపూర్ గ్రామంలో ఏడిఏ మనోహర్ బుధవారం నకిలీ విత్తనాలపై రైతులకు, వ్యవసాయ దుకాణ డీలర్స్‌కు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, ఏఈఓ విజయ్ పలువురు రైతులు పాల్గొన్నారు.

పదిలో విద్యార్థి ప్రతిభ

తాంసి : మండలంలోని కప్పర్ల ఉన్నత పాఠశాల విద్యార్థి కేమ కరణ్ పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో 10జీపీఏ సాధించి శభాష్ అనిపించుకున్నాడు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన కరణ్‌ను ప్రధానోపాధ్యాయుడు కె. కిష్టన్న, ఉపాధ్యాయులు విలాస్‌గౌడ్, సంతోష్ అభినందించారు.

పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే రేఖానాయక్

కడెం : మండలంలోని కొండూకూరు గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదో తరగతిలో పేలవమైన ఫలితాలు

- 76.66 శాతంతో 30 స్థానంలో జిల్లా
- జిల్లాలో అత్యధిక జీపీఏ 9.8

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలో రెండవ స్థానంలో సాధించిన జిల్లా గురువారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పేలవమైన ఉత్తీర్ణత సాధించింది. రాష్ట్రంలో 30 స్థానంలో నిలిచిన జిల్లాలో ఒక్కరు కూడా 10 జీపీఏ సాధించకపోవడం గమనార్హం. జిల్లాలో మొత్తం 6628 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 5051 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తంలో 3047 మంది బాలురు పరీక్షకు హాజరుకాగా 2215 మంది ఉత్తీర్ణత సాధించగా, 3581 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా 2846 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లావ్యాప్తంగా తిర్యాని, లింగాపూర్ కేజీబీవీ పాఠశాలల్లో మత్రమే 100శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

జిల్లావ్యాప్తంగా ఉత్తీర్ణత పొందిన వారిలో 150 మందికిపైగా 9ఆపై జిపిఏ వచ్చినట్లు అధికారులు వివరించారు. వీరిలో జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి 9.8 జిపిఏ జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన అదీన



తెహ్రీన్ | అమూల్య | హారిణి | శైలజ

తెహ్రీన్ సాధించి జిల్లాలో ఏకైక విద్యార్థినిగా నిలిచింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాధికారులు అభినందించారు.

సత్తా చాటిన ఆదర్శ పాఠశాల

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఇంటర్ ఫలితాలతో పాటు పదో తరగతి ఫలితాల్లో కూడా సత్తా చాటింది. 100 మంది విద్యార్థులకు గాను 90 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 9.8 సాధించి ఓకే ఓకే విద్యార్థినిగా నిలిచిన విద్యార్థిని అదీన తెహ్రీన్ నిలిచింది. వీరందరిని ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ సిబ్బంది అభినందించారు.

నిరాశపర్చిన పది ఫలితాలు

ఇంటర్మీడియట్ ఫలితాలతో పోలిస్తే పదో తరగతి ఫలితాలు జిల్లాలో నిరాశ మిగిల్చాయి. గత సంవత్సరం 32 స్థానం నుండి ప్రస్తుత సంవత్సరం 30వ స్థానానికి చేరినప్పటికీ పాస్ శాతం తగ్గింది. 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు తగ్గాయి. ఇన్చార్జి విద్యాధికారి ఉదయబాబు వివరాలు వెల్లడిస్తూ భవిష్యత్తులో ఫలితాలు పెంచేలా, ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని తెలిపారు.

10వ తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-తాండూర్

10వ తరగతి ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ(సిఓఈ) బెల్లంపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుధవారం ఎస్సెస్సీ బోర్డ్ ప్రకటించిన ఫలితాల్లో బెల్లంపల్లి బాలుర గురుకులం నుండి 72మంది పరీక్షకు హాజరుకాగా 72మందీ ఉత్తీర్ణులై 100శాతం ఫలితాలను సాధించారు. వీరిలో కొండగొర్ల సిద్దార్థ 10జిపిఏ సాధించగా నీలాల అభిరాం, గోమాస యశ్వంత్ 9.8జిపిఏ సాధించారు. అదేవిధంగా ఐదుగురు విద్యార్థులు 9.7, 29మంది విద్యార్థులు 9 ఆపైన జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా 10 జిపిఏ సాధించిన కొండగొర్ల సిద్దార్థను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్‌కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు వరమని ప్రమోద్ కుమార్, ఆకెనేపల్లి రాజేష్, గాజుల రాజేందర్, కామెర ప్రేమలత, తేజశ్వి, సమేందర్, ఐ.మల్లేష్, రమేష్, అనిరుద్ పాల్గొన్నారు.

పిల్లల కొరకు 2వ విడత 'టీచ్ ఆసిఫాబాద్'

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వేసవి సెలవుల కారణంగా ఇంటి వద్దనే ఉండే పిల్లల కొరకు 2వ విడత టీచ్ ఆసిఫాబాద్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. బుధవారం జిల్లా పంచాయతీ అధికారితో కలిసి పిరమిల్ ఫౌండేషన్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిరమిడ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలలో 3 నుండి 16 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలు పైతరగతులకు వెళ్లే క్రమంలో వేసవి సెలవుల దృష్ట్యా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత, మౌలిక భాష, గణిత సామర్థ్యాలను వెలికి తీసేందుకు టీచ్ ఆసిఫాబాద్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం గ్రామాలలో నిర్వహించే సమయంలో గ్రామ పటేల్, దేవరీ, కటోడ, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పిల్లలతో విధిగా హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరమిన్ ఫౌండేషన్ ప్రతినిధి సాయినాథ్, ప్రోగ్రాం మేనేజర్, ఉపాధి కల్పన అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మండల అన్నదాతలకు సన్మానం

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని రైతువేదికలో మండల రైతులను బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ ఆఫీసర్ కాడే స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాడే స్వామి మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగానన్నారు. ఉడతా భక్తిగా పేదవారి కోసం ఏదో సాయం చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. కరోనా సమయంలో తన వంతుగా ప్రతి ఇంటికి కూరగాయలు పంపిణీ చేశానన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, బ్యాగులు పంపిణీ చేశానన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ పంటలు, ఎరువులు, విత్తనాలు, దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని శాలువాలతో సన్మానించారు. అనంతరం కాడే స్వామి దంపతులను అధికారులు, నాయకులు, రైతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు మోహన్‌దాస్, హార్టికల్చర్ మహేష్, తహసీల్దార్ వనజ, ఎస్ఐ అప్పారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి మహేందర్, ఏఈవో సరిత, ఎంపీటీసీ చంటి, సర్పంచులు ఆనంద్, పోతారెడ్డి, సుభాష్, గోవింద్, వెంకటమ్మ, మాల సంక్షేమ సంఘం నాయకులు పాశం రాఘవేంద్ర, భగవాండ్లు, నాయకులు గంగన్న, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, రైతులు శ్రీనివాసరెడ్డి, దేవన్న, ఊశన్న, వెంకట్‌రెడ్డి, కాడే నారాయణ, రాంరెడ్డి, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, నాయకులు పాల్గొన్నారు.



శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-7 గనిపై ఫిట్ సెక్రెటరీ మేండే వెంకటి అధ్వర్యంలో మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్రమశక్తి అవార్డు అందుకున్న ఏరియా శ్రమశక్తి అవార్డు గ్రహీతలు ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, జిఎం కమిటీ సభ్యులు పెట్టం లక్ష్మణ్‌ను ఆర్కే -7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు, గని మేనేజర్ సాయి ప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక హక్కులు సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి రవిశంకర్, జిఎం చర్చల ప్రతినిధి వెంగళ కుమారస్వామి, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, భువనగిరి కిషన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్, ఏరియా నాయకులు రమేష్ పాల్గొన్నారు.



పది పరీక్షలో తవక్కల్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని తవక్కల్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాంపెల్లి శ్రావ్య, పంచిక శివాని, కంబాల జశ్వంత్ 9.8 గ్రేడ్ సాధించి పట్టణంలో మొదటి స్థానం సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ శుభాకాంక్షలు తెలిపారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని సాలెగూడ గ్రామంలో వాల్మీకి(బేస్త) సంఘం కమ్యూనిటీ హాల్ స్థలం కేటాయింపు కొరకు జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో ఎక్కువ జనాభా ఉన్న వాల్మీకిలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీంరావ్, గోమన్, ముషిర్, సాలెగూడ బేస్త కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నవతెలంగాణ-లక్ష్మణచాంద



మండలంలోని పొట్టపెల్లి-కే గ్రామంలో బుధవారం విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెందింది. పోతుగంటి సాయన్నకు చెందిన గేదె ఎప్పటిలాగే మేతకు వెళ్లి ప్రమాదశావత్తు విద్యుత్ స్థంభానికున్న సపోర్ట్ వైర్‌కు తగిలి మృతి చెందింది. రూ.70వేల నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నష్ట పరిహారం అందించాలని కోరారు. విషయం తెలిసిన వెంటనే విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ సీతారామ్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ హైమావతి రాజు, విద్యుత్ సిబ్బంది రవితేజ, నవీన్, వీడీసీ సభ్యులు ఉన్నారు.

ఈదురుగాలులతో అకాల వర్షం

నవతెలంగాణ-లక్ష్మణచాంద



ఈదురుగాలులతో కూడిన అకాల వర్షంతో మండలంలో అపార నష్టం సంభవించింది. పొట్టపెల్లి-కే గ్రామంలో భారీ వృక్షాలు నేలకొరిగి రాకపోకలు స్తంభించాయి. ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో చెట్లను తొలిగించారు. గ్రామానికి చెందిన గాండ్ల రాములు ఇల్లు పూర్తిగా దెబ్బతింది. ఇంట్లో వస్తువులు కొట్టుకుపోయాయని బాధితులు వాపోయారు. ఇల్లు కూలిపోయిన నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. గ్రామంలో సుమారు 10 విద్యుత్ స్తంభాలు పడిపోయి భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు సర్పంచ్ హైమావతి రాజు పేర్కొన్నారు.

కృష్ణవేణి పాఠశాల ప్రభంజనం

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. విద్యార్థుల్లో 95 శాతం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులయ్యారని పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ కిషోర్ తెలిపారు. మండలంలోని తర్లపాడు గ్రామానికి చెందిన గుండేటి రిషిత 10/10, ఖానాపూర్ పట్టణంలోని ఇంద్రానగర్‌కు చెందిన విగ్నేష్ 10/10 ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అంతేకాకుండా రవిన గోస్వామి 9.8, జి శివాని 9.8, మేవా కుమారి 9.8 సుశాంత్ మనోజ్ 9.7, తుబా తరుణం 9.7, సిహెచ్ హాసిని 9.7, అంజల్నా 9.7, ఎండి రోహేన హయ్మద్ 9.5, పి నరసింహ 9.5, అవేజ్ 9.5, వైశాలి 9.5, శివాని 9.5, నస్వా సాహిబ్ 9.5 ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరికి పాఠశాల యాజమాన్యం, సిబ్బంది అభినందనలు తెలిపారు.

స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో దివ్యాంగులకు అవగాహన

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం క్యాడర్, ఎనేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో మార్గదర్శి కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సంస్థ డైరెక్టర్ హరిబాబు, మలికార్జున అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో 80 మంది దివ్యాంగులు హాజరయ్యారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా వికలాంగులకు ట్రైనింగ్ ఇప్పించి లోన్ ఇచ్చి స్వతగా వ్యాపారాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని, వారి కోసం నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఇంఛార్జి చైర్మన్ సురేష్ ఆడే, ఎంపిటిసి కొలెట్కర్ పరమేశ్వర్, పవార్ మోహన్, ప్రమోద్, రాథోడ్ శ్రీనివాస్, నాందేవ్, నగేష్, సేవంతాబాయి పాల్గొన్నారు.

ఎస్సెస్సీ ఫలితాల్లో పుంజుకున్న ఆశ్రమాలు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



సెకండరీ బోర్డ్ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో ఐటీడీఏ ఆశ్రమాలు గతం కంటే ఈ సారి పుంజుకున్నాయి. స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థి గిత్తె వంశీ కుమార్ 9.5 గ్రేడ్ సాధించగా, హెచ్.నర్సింగ్ 9.3, చోపాడే గౌరీ 9.2 గ్రేడులు సాధించారు. మొత్తం 228/217 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఐటీడీఏ.ఆశ్రమ పాఠశాల(బాలికలు) ఇంద్రవెల్లిలో మొత్తం 62/62 విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. కేస్లాపూర్ ఆశ్రమ పాఠశాల (బాలికలు)లో మొత్తం 84/81తో 96.4శాతం, పిట్టబొంగరం ఆశ్రమంలో 32/28తో 91.02శాతం, వడగావ్‌లో 32/28తో 87.5శాతం, చిచ్‌దరి ఖానాపూర్‌లో 13/13తో 100శాతం ఫలితాలు సాధించాయి. ఇంద్రవెల్లి జడ్పీ పాఠశాలలో మండల టాపర్‌గా 9.5 గ్రేడ్ సాధించినందుకు హెచ్ఎం గోపాల్ సింగ్ తిలావత్‌ను పలువురు అభినందించారు.

పారదర్శక ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు

నవతెలంగాణ-నిర్మల్

పారదర్శక ఓటరు జాబితా రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు జాబితా నమోదు అధికారి, ఆర్డీవో స్రవంతి అన్నారు. కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ పార్టీ ప్రతినిధులు, తహసీల్దార్‌ల సమావేశంలో మాట్లాడారు. ఓటరు జాబితాను ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పారదర్శకంగా తయారు చేసేందుకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఆరు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న ఇంటిని తనిఖీ చేసి వాటిలో ఏవైనా మార్పులు ఉంటే సరి చేయనున్నట్లు చెప్పారు.

పది ఫలితాల్లో మండల విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-లక్ష్మణచాంద



పదో తరగతి ఫలితాలలో మండలంలోని పొట్టపెల్లి-కే గ్రామ విద్యార్థి జెడ్డి మణిదీప్ 9.7 గ్రేడ్ మార్కులతో ప్రతిభ చాటాడు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యావంతులు అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఎస్సీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవ తెలంగాణ-ఖానాపూర్



మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో రెండు లక్షల రూపాయలతో ఎస్సీ భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రేఖానాయక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. అనంతరం అక్కడ నూతనంగా ఐకేపీ అధర్వంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్ బస్టాండ్‌లో ప్లాట్ ఫామ్‌ల మార్పు

నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ బస్టాండ్‌లో పలు బస్టాప్‌ల ప్లాట్ ఫామ్‌లను మార్పు చేసినట్లు డీఎం సాయన్న తెలిపారు. ప్లాట్‌ఫామ్‌ల మార్పు ఈ నెల 12 నుంచి జరుగుతుందన్నారు. ట్రాఫిక్ జామ్ దృష్ట్యా ఆదిలాబాద్, నాగ్‌పూర్ ప్లాట్ ఫామ్ నెంబర్ 1 నుంచి 8వ నెంబర్ ప్లాట్ ఫామ్‌కు, ప్రస్తుతం 8వ నెంబర్ ప్లాట్‌ఫాంపై ఉన్న ఖానాపూర్, మెట్ పెల్లి, కోరుట్ల, జగిత్యాల, రాయకల్, కాగజ్‌నగర్, మంచిర్యాలను ఒకటో నెంబర్ ప్లాట్‌ఫామ్‌కు మార్చనున్నట్లు చెప్పారు. అలాగే పలు బస్టాప్‌ల ప్లాట్‌ఫామ్‌లు మార్పు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు మార్పులను గమనించాలని కోరారు.

ఇంటర్ విద్యార్థులకు అభినందనలు



నవతెలంగాణ -ఖానాపూర్

ప్రతిభ కనబర్చిన ఖానాపూర్ పట్టణంలోని ఏఆర్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులను బుధవారం ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ ఆమె నివాసంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే బాగా చదువుకోవాలన్నారు. ఖానాపూర్ విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచి ర్యాంకులు సాధించటం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల బృందాన్ని అభినందించారు.

ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా మార్పులు చేయడం జరిగిందన్నారు. ఫారం-6 ద్వారా నూతన ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్ల నమోదుకు బూత్ స్థాయి అధికారులకు సహకారం అందించాలని కోరారు. అధికారుల పర్యవేక్షణలో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి, ఒకే చిరునామా, ఒకే పేరుతో పలుమార్లు ఉన్న 165 మంది ఓటర్లను గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. ఆ సమాచారాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను వినియోగించి ఓటర్ల పోలింగ్ బూత్, పేరు, చిరునామా వంటి వివరాలు తెలుసుకోవచ్చని, గ్రామ, వార్డు స్థాయిలలో సమావేశాలు నిర్వహించి ఓటర్ల నమోదు, మార్పు, తొలగింపు విధానంపై అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎలాంటి తప్పులు లేని ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి అధికారులు సమన్వయం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రమేష్ రాథోడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, డిప్యూటీ తహసీల్దార్లు శ్రీవాణి, మహేష్, సాంకేతిక సిబ్బంది ఉమాకాంత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మల్లన్న, ప్రవీణ్ కుమార్, దత్త్రాతి, రాహుల్ కుమార్, నయీమ్, అలీ పాల్గొన్నారు.

పదిలో ఆరు పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు

నవతెలంగాణ-నార్నూర్

పదో తరగతి ఫలితాలలో నార్నూర్, గాదిగూడ మండలాల్లోని మొత్తం 14 పాఠశాలల్లో 6 పాఠశాలలో వంద శాతం ఫలితాలు వచ్చినట్లు ఎంఈఓ అశన్న పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాలలో 86మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీఎస్ఎస్ నార్నూర్‌లో 16 మందికి 12 మంది పాసై 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీఎస్ఎస్ నార్నూర్ ఉర్దూ మీడియంలో ఏడుగురు పరీక్షలు రాయగా ఆరుగురు పాసై 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీఎస్ఎస్ తాడిహత్నూర్‌లో 23మంది పరీక్షలు రాయగా 21 మంది పాసై 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీఎస్ఎస్ భీంపూర్‌లో 16 మంది పాసై 72 శాతం ఫలితాలు వచ్చాయి. కేజీబీవి నార్నూర్‌లో 31, పాసై 96 శాతం ఫలితాలు, మాన్యాపూర్ ఆశ్రమ పాఠశాలలో 22 మంది పాసై 91 శాతం, ఆశ్రమ పాఠశాల తాడిహత్నూర్‌లో 31మంది పాసై వంద శాతం ఫలితాలు సాధించారు. ఆశ్రమ పాఠశాల జామడలో 34 మంది పాసై 91 శాతం, నార్నూర్‌లో 20 మంది పాసై 88 శాతం ఫలితాలు, గాదిగూడ మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో మొత్తం 21 మంది పాసై వంద శాతం ఫలితాలు సాధించారు. ఆశ్రమ పాఠశాల ఝరిలో మొత్తం 23 మంది పాసై వంద శాతం ఫలితాలు, అర్జునిలో మొత్తం 37 మంది పాసై వంద శాతం, కేజీబీవిలో మొత్తం 37 మంది పాసై వంద శాతం ఫలితాలు సాధించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన జే సుమిత్ 9.8 గ్రేడ్ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.

ఇంటర్‌లో ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

మంగళవారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఆదర్శ కళాశాల విద్యార్థులు అధిక మార్కులు సాధించారు. ఎంపిసి సెకండ్ ఇయర్‌లో 1000గాను చౌహాన్ ఆర్థిక 970 మార్కులు, బైపిసిలో మానేపల్లి మేఘన 961 మార్కులు సాధించారు. అదేవిధంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసిలో రాథోడ్ నికిత 470కి గాను 455, బైపిసిలో దోర్లే విజయలక్ష్మి 422 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని ప్రత్యూష 961 మార్కులు సాధించి కాలేజ్ టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరంలో 82 శాతం, రెండో సంవత్సరంలో 96 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ కళాశాల మొదటి రెండో సంవత్సరంలో 97శాతం మంది విద్యార్థులు, గాదిగుడ మండలంలోని కెజిబివిలో మొదటి సంవత్సరంలో 34మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 39 మంది విద్యార్థినులు పాసయ్యారు. 89 శాతం మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ఎస్ఓ ప్రియాంక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చినపర్రెడ్డి తెలిపారు.

గత ప్రభుత్వాలు అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

ఆదిలాబాద్ అభివృద్ధిని గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని, తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలో వేల కోట్ల రూపాయలతో ఆదిలాబాద్‌ను అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో రూ.2 కోట్ల 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఇక్కట్లను దూరం చేసేందుకు కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. బంగారుగూడ, అనుకుంట మార్గాల్లో గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని గుర్తు చేశారు. త్వరలోనే రూ.55 కోట్లతో నిర్మించనున్న కలెక్టరేట్ నిర్మాణానికి భూమిపూజ చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న జిల్లా అభివృద్ధిపై ప్రతిపక్ష నాయకులు రాజకీయ పబ్బం కోసం విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా అనవసర ఆరోపణలు, దుష్ప్రచారాలు మానాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, రాంకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో మొదటి స్థానం సాధించడంపై మంత్రి అల్లోల హర్షం

నవతెలంగాణ-నిర్మల్

రాష్ట్రంలో పదోతరగతి ఫలితాల్లో జిల్లా మొదటిస్థానం సాధించడంపై రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు తిరుగులేని ప్రతిభను కనబరిచారని తెలిపారు. కలెక్టర్, డీఈఓ, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులను మంత్రి అభినందించారు. ఇదే ఉత్సాహంతో పని చేసి, మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

జిల్లాను పదో తరగతి ఫలితాల్లో నెంబర్ వన్‌గా నిలపాలని అటవీ, పర్యావరణ, న్యాయ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. జిల్లా మరింత మెరుగైన స్థానం పొందేలా అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రతి స్కూల్ వందశాతం సాధించేలా టార్గెట్లు విధించారు. గత ఏడాది టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లాకు రెండవ స్థానం దక్కిన సందర్భంలోనే వచ్చే ఏడాది ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని దిశానిర్దేశం చేశారు.

శోభాయాత్రలో పాల్గొన్న జడ్పీ చైర్మన్



నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయం విగ్రహ ప్రతిష్టాపన పూజ 12న జరగనుంది. ఆలయ ప్రారంభోత్సవంతో పాటు నూతన విగ్రహం, కలశ ప్రతిష్టాపన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్ర వేడుకలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, సేవాలాల్ దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహారాజ్ పాల్గొన్నారు. భక్తులు, మహిళలు లయబద్ధంగా కోలాట నృత్యాలు చేశారు. 12న జరిగే వెంకటేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి జిల్లాలోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, పిఏసిఎస్ ఇంఛార్జి చైర్మన్ ఆడే సురేష్, రాథోడ్ ఉత్తమ్, ఇరిగేషన్ ఈఈ విట్టల్, ఎంపిటిసి పరమేశ్వర్, ఫ్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావు, కోర్రెల మహేందర్, ఆడే దిగంబర్, విశ్వనాథ్, మోబిలాల్ డిఈ, సూరజ్, సుభాష్, అహ్మద్, రాథోడ్ భీంరావ్(ఈఈ), మాజీ జెడ్పీటీసిలు బ్రిజులాల్, రూపావతి పుష్కర్, శివాజీ,రాథోడ్ గణేష్ పాల్గొన్నారు.

15నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-ఉట్నూర్

సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 15 నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. మండలంలోని కేబీ ప్రాంగణంలో గల క్రీడా మైదానాన్ని ఎంపీడీఓ తిరుమల, ఎస్సై భరత్ సుమన్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడా పోటీలు ప్రారంభమయ్యే సరికి మైదానమంతా శుభ్రంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పోటీలు 15 నుండి 17 వరకు కొనసాగుతాయని, ఆసక్తి గల క్రీడాకారులు 12లోపు మండలంలోని ఆయా పంచాయతీ కార్యదర్శులకు తెలియజేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, కబడ్డి, ఫుట్‌బాల్ క్రీడలు జరగనున్నాయని, అభ్యర్థులు, క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తపాలా బ్యాంకింగ్ సేవలు ప్రారంభం



నవతెలంగాణ-నార్నూర్

మారుమూల గ్రామాలలో నివసించే ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఏడు కొత్త బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లు మంజూరు చేసిందని తపాలా సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సుజిత్ కుమార్ అన్నారు. బుధవారం గాదిగూడ మండల పరిధిలోని ఖాండవ్, పరస్వాడ-కె గ్రామంలో నూతన బ్రాంచి తపాలా కార్యాలయాలను ఆయన ప్రారంభించారు. ఈ కొత్త కార్యాలయాల్లో తపాలా మరియు బ్యాంకింగ్ సేవలు దశల వారీగా పెంచుతూ పూర్తి స్థాయిలో సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఖాండవ్ గ్రామ సర్పంచ్ చంద్రహరి, పరస్వాడ-కె సర్పంచ్ అడ గంగుబాయి, పాండురంగ్, రమేష్, భరత్, ఇంఛార్జి బిపిఎంలు శివ, తానాజి పాల్గొన్నారు.

సోమేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలి

నవతెలంగాణ-నిర్మల్

మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్‌ను ప్రభుత్వ సలహాదారుని పదవి నుంచి వెంటనే తొలగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు, సారంగాపూర్ జెడ్పీటీసీ పి. రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్ 31 డిసెంబర్ 2019 నుంచి 2023 జనవరి వరకు తెలంగాణకు సీఎస్‌గా సుదీర్ఘకాలం పనిచేశారన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన సోమేశ్‌కుమార్‌ను రాజీనామా చేయించి తిరిగి తెలంగాణలో నియమించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పదో తరగతిలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కడెం




పదవ తరగతిలో ఫలితాల్లో మండల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. కే లహరిక 9.7, దివ్య 9.7, వైష్ణవి 9.5, అరుణ 9.5, ఈ రాఘవ 9.5, ఎం అఖిల 9.3 జిపిఏ సాధించారు. వారికి ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్‌లు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

సమ్మర్ క్యాంపులో అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్

స్థానిక సంకల్ప్ కిడ్స్ క్యాంపస్ వారు సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు బుధవారం ప్రత్యేక అల్పాహారం (ఇడ్లీ, వడ) ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు అల్పాహారం అందజేసిన క్యాంపస్ నిర్వాహకులను సమ్మర్ క్యాంప్ నిర్వాహకులు గంట క్రాంతి, మండల ఇన్చార్జి రవీందర్‌గౌడ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, డిఆర్‌బిఎస్ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్, బిఆర్ఎస్ బీసీ సెల్ టౌన్ అధ్యక్షుడు కొట మహేష్, ప్రత్యేక శిబిరం పీఈటీటి ఇమ్రాన్, వాలంటీర్లు అజీమ్, ఆరిఫ్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీసీ స్టడీ సర్కిల్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో గురుకులం ఉపాధ్యాయుల ఉద్యోగాల కోసం అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజాలింగు, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థులు ఈనెల 12 నుండి 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణ జూన్ 1 నుండి ప్రారంభవుతుందని తెలిపారు. తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి ఐదు లక్షల లోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాల కోసం 08732221280 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

పదోతరగతి ఫలితాల్లో వశిష్ట ఈ-టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-నిర్మల్




పదో తరగతి ఫలితాల్లో జిల్లాకేంద్రంలోని వశిష్ట ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాలలో రిత్విక, విశాల్‌లు 10కి 10 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సెక్రెటరీ గొల్లపల్లి మాధవి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్య నారాయణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ రమేష్ పాల్గొన్నారు.

22రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోరా?

నవతెలంగాణ-ఖానాపూర్

ఐకెపి వివోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. వివోఏలు 22 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి వివోఎలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ముట్టడించబోతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

వివోఏల కమిటీ ఎన్నిక

వీఓఏల కమిటీ అధ్యక్షురాలిగా పి.లావణ్య, ఉపాధ్యక్షురాలిగాస్వప్న, జి లావణ్య, డివిజన్ కార్యదర్శిగా బి రవీందర్, సహాయ కార్యదర్శులుగా శ్రావణి, సిహెచ్ రవి, కోశాధికారిగా సురేష్ ఎన్నికయ్యారు. నియోజకవర్గ కమిటీ సభ్యులుగా శైలజ, వనిత, మమత, కవిత, మమత ఎన్నికయ్యారు.

ఖానాపూర్‌లో ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ- ఖానాపూర్



ఖానాపూర్ పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ 12వ వార్డులో ప్రభుత్వ పాఠశాల భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారంతో ముగిసింది. ఇన్ని రోజులు వార్డ్ ప్రజల కంటి సమస్యలను వైద్య సిబ్బంది పరీక్షించి మందులు, కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఫౌజియ షబ్బీర్ పాషా, డాక్టర్లు సలేహ తబస్సుమ్, నిఖిత, హాస్పిటల్ సిబ్బంది, ఎఎన్ఎం పద్మ, పార్వతి, డిఇఓ శ్రావణ్, రాఘవేంద్ర, మెప్మా ఆర్‌పి నారాయణ, ఆశా వర్కర్లు, పుష్ప, స్వాతి, వనజ, త్రివేణి, మున్సిపల్ సిబ్బంది గంగారాం పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-నిర్మల్

మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం అల్లోల సురేందర్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించారు. అంతకుముందు స్థానిక ప్రియదర్శిని నగర్‌లోని మున్సిపల్‌చైర్మెన్ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

నవతెలంగాణ
www.navatelangana.com
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలో బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 56 మంది విద్యార్థులకు గాను 31 మంది విద్యార్థులు, చెడ్వాయి ఉన్నత పాఠశాలలో 35 మంది విద్యార్థులకుగాను 16 మంది, కమ్మర్‌గాం ఆశ్రమ పాఠశాలలో 16 మంది విద్యార్థులకుగాను ఏడుగురు విద్యార్థులు, ఎల్లూరు ఆశ్రమ పాఠశాలలో 22 మంది విద్యార్థులకుగాను 11 మంది, కస్తూర్బాగాంధీ పాఠశాలలో 42 మంది విద్యార్థులకుగాను 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించినట్టు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శరణ్య, జాడి నాగమణి 8.3 సాధించి మండల టాపర్‌లుగా నిలిచారు.

మండలంలో 88.28 శాతం పది ఫలితాలు

నవతెలంగాణ-భీమిని

మండలో 4 ఉన్నత పాఠశాలలో 111 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 98 మంది పాస్ అయ్యారు. భీమిని కస్తూర్బా బాలికల పాఠశాలో 9.0 జీపీఏ సాధించిన విద్యార్థినిలు ముగ్గురు కే.సంధ్యారాణి, ఎం.స్వరూప, జీ.స్వప్న ఈ ముగ్గురు 9 పాయింట్ సాధించారు. భీమిని ఉన్నత పాఠశాలో కే.రవికుమార్ 9 పాయింట్ సాధించాడు. భీమిని ఉన్నత పాఠశాలో ఇంగ్లీష్ మీడియంలో 27 మందికి గాను 24 పాస్ అయ్యారు, తెలుగు మీడియంలో 22 గాను 14 పాస్ అయ్యారు. భీమిని ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం కలిపి మొత్తం 49 మందికి గాను 38 పాస్ అయ్యారు. వెంకటాపూర్ పాఠశాలలో 11 మందికి గాను 10 పాస్ అయ్యారు, కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో 30 గాను 30 పాస్ అయ్యారు. వీగాం ఉన్నత పాఠశాలలో 21 మందికి గాను 20 పాస్ అయ్యారు.

పది ఫలితాల్లో కలమడుగు విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని కలమడుగు జడ్పీ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు టెన్త్‌లో మంచి ప్రతిభను కనబరిచి మండల టాపర్లుగా నిలిచారని విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ తెలిపారు. కలమడుగు జడ్పీ పాఠశాలకు చెందిన శ్రీరాముల సంహిత టెన్త్ ఫలితాలలో 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అదే పాఠశాలకు చెందిన శివనందిని 9.8 జీపీఏను సాధించారని తెలిపారు. మొత్తం మండలంలో అన్ని పాఠశాలల్లో 88 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. 100 శాతం ఉత్తీర్ణతతో మండలంలోని కామన్‌పల్లి జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రథమ స్థానంలో నిలువగా, 96 శాతం ఉత్తీర్ణతతో బాదం పెల్లి చింతగూడ ప్రభుత్వ పాఠశాలలో రెండవ స్థానంలో నిలిచాయన్నారు. అలాగే మండలంలోని స్టేట్ ప్రైవేటు పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. 9.8 ఎల్. శివ పాఠశాల ప్రథమ స్థానంలో నిలువగా 9.7 జీపీఏతో, ఎనిమిది మంది విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిర్చారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వారిని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన రాఘవేంద్ర లిటిల్ హన్స్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. వీరిని ఆ పాఠశాల చైర్మన్, జడ్పీటీసీ ఎర్ర శేఖర్, కరెస్పాండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు. కలమడుగు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సంహిత జీపీఎస్ సాధించింది.

చలివేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని ఫ్లడ్ కాలనీ, సీసీసీ కార్నర్, శ్రీరాంపూర్ బస్టాండ్ సమీపంలో చలివేంద్రాలను డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ప్రేమ్సాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని పాదాచార్ల దాహార్తి తీర్చడానికి కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ద్వారా చలివేంద్రాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ సురిమిళ్ల వేణు, డీసీసీ జనరల్ సెక్రటరీ భూపతి శ్రీనివాస్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖలీద్, మాజీ ఎంపీటీసీ శ్రీపతి మల్లేష్, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్ని మధుకర్, నాయకులు దరవెని తిరుపతి, నరిగే నరేష్, శక్రిన్, పోశం, మారు మల్లయ్య, రావి కిషన్, సాగర్, శశి పాల్గొన్నారు.

వాహనాలపై యువకులకు అవగాహన



నవతెలంగాణ-భీమిని

నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని భీమిని ఏఎస్సై రాజయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద యువకులకు అవగాహన కల్పించారు. యువకులు బైక్ పై ముగ్గురు వెళ్లరాదని అలా వెళ్లిన వారిపై జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారుడు లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలను వెంట తెచ్చుకోవాలని, హై స్పీడ్‌తో వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవిస్తాయని, మద్యం తాగి వాహనం నడపరాదని సూచనలు చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు సన్మానం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రమ శక్తి అవార్డు పొందిన కార్మికులు తోట రాజిరెడ్డి, ఇప్ప సమ్మయ్య, బిళ్ళ మాధవరెడ్డిలకు బుధవారం మందమర్రి ఏరియా వర్క్ షాప్‌లో ఘనంగా సన్మానించారు. టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ కొండల్‌రావు ఆధ్వర్యంలో టీబీజీకేఎస్, ఏఐటీయూసీ నాయకులు వర్క్ షాప్ కార్మికులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం నర్సింహరాజు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర ఉపాధ్యక్షుడు బడికల సంపత్ కుమార్, ఇంజనీర్లు శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

15 నుంచి చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

చీఫ్ మినిస్టర్ కప్-2023 క్రీడా పోటీలను ఈ నెల 15వ తేదీ నుంచి మండలస్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ గంగాసింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలస్థాయి క్రీడాకారులు వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్టు, ఆసక్తి కలిగిన క్రీడాకారులు వారి పేర్లు, ఫోన్ నెంబర్లను మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలస్థాయి విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. మండలస్థాయిలో క్రీడలు నిర్వహించడానికి మండలస్థాయి కమిటీని ఏర్పాటుచేశారని, ఈ కమిటీలో ఎంపీపీ చైర్మన్‌గా, జడ్పీటీసీ మెంబర్‌గా, ఎంపీడీఓ కన్వీనర్‌గా, తహసీల్దార్, మండల విద్యాధికారి, సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్, ఫిజికల్ డైరెక్టర్లు మెంబర్‌లుగా ఉన్నారన్నారు. క్రీడాకారులు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని వివరించారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా స్థానం అభినందనీయం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానం నిలడం గర్వకారణమని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రుల సమక్షంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానం సాధించడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో మునుముందు రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్‌ను శాలువాతో సన్మానించారు. జనరల్ విద్యార్థులలో 4 వేల మంది పరీక్షలకు హాజరు కాగా 3 వేల 249 మంది ఉత్తీర్ణులయ్యారని 81 శాతం ఉత్తీర్ణతతో జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ కళాశాలల్లోని విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం హర్షణీయమని, విద్యార్థులు భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో సైతం మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. అత్యున్నత ప్రతిభ కనబర్చిన వారిలో ఎంజేపీ కళాశాల విద్యార్థిని దీపిక బిస్వాస్ (985), త్రిష (984), సంధ్యారాణి (981), ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థి యశశ్రీ (976), సుప్రియ (971), ప్రభుత్వ జూనియర్ కళాశాల- జైనూర్ విద్యార్థి పెందూర్ రాజు (973), ప్రభుత్వ జూనియర్ కళాశాల- కాగజ్ నగర్ విద్యార్థి పవన్ కళ్యాణ్(969) మార్కులతో అత్యున్నత ప్రతిభ కనబరిచారని తెలిపారు. విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో ముందుకు సాగాలని, వారికి తగిన ప్రోత్సాహం అందించేందుకు తల్లిదండ్రులు, అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు,



తల్లితండ్రులు పాల్గొన్నారు.

జిల్లా మాధ్యమిక విద్య కార్యాలయంలో ఫలితాల సందడి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ సన్మానించారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ జూనియర్ కళాశాలల్లో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మాధ్యమిక విద్య కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలల టాపర్లుగా పలువురు విద్యార్థులను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి మిఠాయిల పంపిణీ చేసారు. ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు జాతీయ మెరిట్ స్కాలర్ షిప్, ఇన్ స్పైర్ తదితర స్కాలర్ షిప్‌లు పొందవచ్చని సూచించారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ఉన్నత విద్యలో స్కాలర్ షిప్ తదితర సౌకర్యాలు పొందడానికి కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు కృషి చేయాలని కోరారు.

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-జైనూర్

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జైనూర్ మండలకేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో వంద మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 99 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాథోడ్ అలాక్య 8.7 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. మండలంలోని రాసిమెట్ట ఆశ్రమ పాఠశాలలో 79 మంది విద్యార్థులకు గాను 71 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా సౌజన్య 8.8 మార్కులు సాధించి పాఠశాలలో రెండోస్థానంలో నిలిచింది. అదేవిధంగా పాట్నాపూర్ పాఠశాలలో 26 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సోయం జాలుబాయి 8.3 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. పాఠశాలలో మొత్తం 96 శాతంగా నిలిచింది. అదేవిధంగా మార్లావాయి ఆశ్రమ బాలికల పాఠశాలలో 25 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణులయ్యారు. 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా పొచ్చంలొద్ది ఆశ్రమ పాఠశాలలో 33 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. మెస్రం కృష్ణ 8.5 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. అదేవిధంగా పానాపటార్ ఆశ్రమ బాలుర పాఠశాలలో 15 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 60 శాతం ఉత్తీర్ణత సాధించింది.

సిర్పూర్(యు)లో...

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కోహినూర్(బి) పాఠశాలలో 15 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 15 మంది విద్యార్థులు పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మహగావ్ ఆశ్రమ పాఠశాలలో 30 మంది పరీక్షలు రాయగా 29 మంది పాసై 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా పంగిడి ఆశ్రమ పాఠశాలలో 18 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 17 మంది విద్యార్థులు పాసై 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలో 90 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 87 మంది ఉత్తీర్ణత సాధించగా 96.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 12 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 10 మంది పాసై 83 శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలలో 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28 మంది పాసై 86 శాతం ఉత్తీర్ణత సాధించారు.

లింగాపూర్‌లో..

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కేజీబీవీ విద్యాలయంలో 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32 మంది పాసయ్యారు. పాఠశాలలో 76.19 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా జెడ్పీహైస్కూల్ పాఠశాలలో 24 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 22 మంది పాసయ్యారు. 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా మండలంలోని కంచన్‌పెల్లి ఆశ్రమ పాఠశాలలో 18 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 18 మంది ఉత్తీర్ణులై వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గిరిజన విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంతో పలువురు ఉపాధ్యాయుల పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

నవతెలంగాణ-లక్సెట్టిపేట్

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బుధవారం వెలువడిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో మండల స్థాయిలో నిలిచిందని పాఠశాల ప్రిన్సిపల్ యశోదర తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నాన్ రెసిడెన్సియల్ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి 9.8 జీపీఏతో మండలంలో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. బత్తుల హరిణి 9.8 జీపీఏ సాధించగా నాల శ్రీజ 9.7, ఏ కావ్య 9.7, అర్చన 9.5, మల్లీశ్వరి 9.5 సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ యశోదర అభినందించారు. స్థానిక గుడ్ షేపార్డ్ పాఠశాల విద్యార్థులు ముగ్గురు 10 జీపీఏ సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ వై.శ్రీనివాస్ తెలిపారు. 10జీపీఏ సాధించిన ఎం.హర్షిత్10/10, కె. వైశాలి, కె.లక్ష్మణ్, 100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సేబాస్టియన్, డైరెక్టర్ కె.ప్రవీణ్, ఏ.గౌతమ్‌లు అభినందించారు. మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకులానికి చెందిన విద్యార్థులు 100 శాతం ఉతీర్ణతతో పాటు 10 జీపీఏ సాధినట్లు కళాశాల ప్రిన్సిపల్ గౌతమ్ తెలిపారు. పీ.మణికంఠ 10/10, ఎస్. శంకర్ సింగ్ 9.8/10, కే.పున్నం 9.7/10, బి.ఫణీంద్ర, ఆర్.వికాస్, ఆనంద్‌లు 9.5/10ల తో పాటు 77 మందికి 16 మంది విద్యార్థులు 9.0 ఆ పైన జీపీఏలు సాధించారన్నారు. ఉత్తమ





ఫలితాలు సాధించిన విద్యార్థులను ఏటీపీ స్వప్న కుమారి, డిప్యూటీ వార్డెన్ పీ.నిశ్చల, పీఈటీ కార్తీక్, బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, అనిల్ తదితరులు అభినందిచారు.స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ పాఠశాల/కళాశాల విద్యార్థినులు 100శాతం ఫలితాలు సాధించి కళాశాల సత్తాను మరోసారి చాటారని కళాశాల ప్రిన్సిపల్ ఎం.లలిత కుమారి అన్నారు. 2022 - 23 విద్యా సంవత్సరానికి గాను పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు 79 మంది విద్యార్థులు హాజరుకాగా 100 శాతం ఉత్తీర్ణులయ్యారన్నారు. బి.లక్ష్మీ ప్రసన్న, ఎస్.నిఖిత, యూ.లక్ష్మి 9.8 జీపీఏలు సాధించగా, 9.7 జీపీఏ ఇద్దరు, 9.5 జీపీఏ ముగ్గురు, 9.3 జీపీఏ ముగ్గురు, 9.2 జీపీఏ 8 మంది, 9.0 జీపీఏ 11, మొత్తం 79 విద్యార్థినులలో 30 మందికి 9.0 వచ్చాయని తెలిపారు.

ఆసిఫాబాద్ సుందరీకరణకు సమిష్టిగా కృషి చేద్దాం

- **ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్**



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ పట్టణాన్ని ఆహ్లాదకర వాతావరణంతో సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. బుధవారం జిల్లా పంచాయతీ అధికారి సురేందర్‌తో కలిసి అధికారులు, దుకాణ సముదాయ యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కుమురంభీం చౌక్ నుండి ఫారెస్టు చెక్‌పోస్టు వరకు రహదారికి ఇరుప్రక్కల దుకాణాల సముదాయాల ముందు మొక్కలు నాటాలని, వాటి సంరక్షణ దుకాణాల యజమానులు, ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. నేటి నుండి చేపట్టనున్న క్షేత స్థాయి సర్వేలో భాగంగా దుకాణ సముదాయాల యజమానుల కోరిక మేరకు అధికారులు ఆసిఫాబాద్ పంచాయతీ పరిధిలోని మొక్కలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. దుకాణ యజమానులు తమ దుకాణాల ముందు నాటిన మొక్కలను సంరక్షించాలని, మొక్కలు నాటే సమయంలో విద్యుత్ తీగల క్రింద లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎల్.వంశీకృష్ణ, దుకాణాల యజమానులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జన్నారంలో ఈదురు గాలులతో భారీ వర్షం

నవతెలంగాణ-జన్నారం



మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి ఆదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల వెళ్లే ప్రధాన రహదారి చెక్కపల్లి కుంట వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న వృక్షాలు నేలకొరకడంతో, రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జేసీపీ సహాయంతో నేలకొరిగిన చెట్లను పక్కకు జరిపి రాకపోకలకు అంతరాయం కలగకుండా చేశారు. మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలు నేలకొరవడంతో విద్యుత్ సమస్య తలెత్తింది. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో, కిష్టాపూర్, మొర్రిగూడ, మందపల్లి ధర్మారం తదితర గ్రామాల్లో ఉన్న వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కొంతమంది రైతులు తమ ధాన్యం తడవకుండా కవర్లు కప్పుకొని కాపాడుకున్నారు. ఉదయం నుంచి తీవ్ర ఎండగా ఉండి మధ్యాహ్నం సమయంలో ఒకేసారి ఈదురు గాలులతో ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంలో రభిలో పండించే వరి ధాన్యం కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, ఎంపీపీ డుబ్బుల నానయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2060, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2040 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి నట్లు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గురుడుపేట్ సహకార సంఘం వైస్ చైర్మన్ టోంబ్రే మారుతి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు భీంకర్ నారాయణ, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ నాజీం హుస్సేన్, కాగజ్‌నగర్ ఏడీఏ వ్యవసాయ అధికారి మనోహర్, ఏవో రామకృష్ణ, గురుడపెట్ కోపరేటివ్ బ్యాంక్ సీఈఓ రాజేశ్వర్, ఏఈవోలు హెప్సిభ, విజయ్ పాల్గొన్నారు.

పదిలో ఫలితాల్లో 58.77 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంతోపాటు రవీంద్రనగర్-1, బాబాపూర్, గంగాపూర్, కేతిని, బాబాసాగర్, డబ్బా, గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలు 228 విద్యార్థులకు గాను, 134 మంది ఉత్తీర్ణులై మండలంలో 58.77 శాతం ఉత్తీర్ణత సాధించింది. బాబాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో రాజేశ్వరి 8.5 జీపీఎస్ సాధించగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల శృతి 8.3 జీపీఎస్ సాధించి టాపర్లుగా నిలిచారని విద్యాశాఖ అధికారి సోమయ్య తెలిపారు.

పదో తరగతిలో 85 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మొత్తం 127 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 112 మంది ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి పరీక్షలో 78 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 65 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 49 మంది విద్యార్థిలు పరీక్షలు రాయగా 47 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో పర్శా అరవింద్ 9.2, సుచిత్ర 9.0 మార్కులు సాధించారు. 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు జగదీష్ తెలిపారు.

గనిని సందర్శించిన డీసీపీ రాంనాథ్ కేకన్



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-7 గనిని మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ వారి కుటుంబ సభ్యులతో ఆర్కే-7 గనిని మంగళవారం సందర్శించారు. అనంతరం వారు గనిలో పని స్థలాలను పరిశీలించారు. గనిలో కార్మికులు ఏ విధంగా బొగ్గును గని నుండి బయటకు వెలికి తీస్తారో గని మేనేజర్ సాయి ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంచిర్యాల డీసీపీ మాట్లాడుతూ ప్రకృతి విరుద్ధంగా 200 నుండి 300 లోతులోకి వెళ్లి పని చేస్తున్న కార్మికుల కష్టాన్ని తెలుసుకున్నానని, వారికష్టాన్ని మాటల్లో చెప్పలేమని కార్మికులు తీసుకున్న బొగ్గు వల్లనే మన దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయని అన్నారు. కుటుంబ సభ్యులతో గనిని సందర్శించడం చాలా సంతోషంగా ఉందని, నా పిల్లలు కూడా గని లోపల ఇలా కార్మికులు ఏ విధంగా పనులు నిర్వహిస్తారో తెలుసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సాయిప్రసాద్, శ్రీరాంపూర్ సీఐ రాజు, ఎస్సై మానస, రక్షణాధికారి రవిశంకర్, అండర్ మేనేజర్లు వెంకట రామ్, లక్ష్మణ్, శశాంక్ సాయి, ఇంజనీర్ తోట రమేష్ పాల్గొన్నారు.

వీఓఏల చలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ వీఓఏలు చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి చలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కార్యక్రమం చేపట్టి ఎమ్మెల్యే పీఏకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26,000 చెల్లించడంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం డిమాండ్ల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పరిష్కారం కోసం చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. సమ్మె విరమిస్తే చర్చలు జరుపుతామని అధికారులు చెబుతున్నారని గతంలో ఎన్నో సందర్భంలో ఇవే మాటలు చెప్పారని గుర్తు చేశారు. అధికారుల తీరును నిరసిస్తూ సమ్మె చేస్తున్నట్లు ప్రభుత్వం వెంటనే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, రాష్ట్ర నాయకురాలు సునీత, నాయకులు ధనరాజ్, అన్నపూర్ణ, భరత్, జేవంత్, రవీందర్, ఆనందరావు, నారాయణ, సంతోష్, విజయ్, దత్తు, తుకారాం, రవి, బుద్దు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తాం'



నవతెలంగాణ-జన్నారం

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తమ సమ్మెను కొనసాగిస్తామని జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు లకావత్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో మంగళవారం 13వ రోజు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాల శిక్షణ కాలం పూర్తయినప్పటికీ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఇలా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సరిత, లావణ్య కరుణ, ఇజాజ్, ప్రసాద్, శ్రీకాంత్, ప్రమోద్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

4

గురువారం 11 మే 2023

ఆదిలాబాద్ డీడబ్ల్యుఓగా సుభద్ర బాధ్యతలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, వయోవద్ధుల, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిణిగా సుభద్ర బుధవారం బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెను అంగన్‌వాడీ టీచర్లు కలిసి అభినందనలు తెలిపారు. టీఎస్టీటీఎస్ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు రాధా నేతత్వంలో అధికారిణి సుభద్రాను కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బదిలీపై వెళుతున్న ఐసీడీఎస్ అధికారిణి మిల్కా, యూనియన్ ప్రధాన కార్యదర్శి సునంద, సభ్యులు కవిత, నర్సమ్మ ఉన్నారు.

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చిలాటిగూడలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చౌదరి హేమాజీ(32) మద్యం మత్తులో గుర్తుతెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గుర్తించిన కుటుంబీకులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకురావడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై రమేష్ తెలిపారు.



పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



నవతెలంగాణ-కోటపల్లి

ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. చెన్నూర్ మండలంలోని బావురావుపేట గ్రామ శివారులోనే అసైన్డ్ భూములను పేదలకు ఇవ్వాలని చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఎండి అవేజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి బుధవారం ఆమె హాజరై మాట్లాడారు. ఇండ్ల స్థలాల కోసం నిరుపేద మహిళలు చేస్తున్న పోరాటం ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఆగదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కోసం చేస్తున్న పోరాటంలో నిరుపేదల పైన కేసులు పెట్టడం సమంజసం కాదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి స్థలాలు వెంటనే మంజూరు చేయాలని లేనిచో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకే రవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు దాసరి రాజేశ్వరి, బోడంకి చందు, అవేజ్ పాల్గొన్నారు.

అభ్యాసన ఆహ్లాదకరంగా ఉండాలి

నవతెలంగాణ-రెబ్బెన

పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసన ఆహ్లాదకరంగా ఉండాలని ఎస్‌సీఈఆర్‌టీ ప్రొఫెసర్ కాడక్టర్ సురేబాబు అన్నారు. బుధవారం మండలంలోని వంకులంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఏటవైజైపుల్ ఎస్‌యూఎల్ లెర్నింగ్ సెంటర్(సమ్మర్ క్యాంపును) ఎస్‌సీఈఆర్‌టీ, స్కూల్స్ లీడర్‌షిప్ అకాడమి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యాసన ఆహ్లాదకరంగా ఉండాలన్నారు. వేసవి సెలవుల్లో జైఫుల్ లెర్నింగ్ సెంటర్(సమ్మర్ క్యాంపును) ఏర్పాటుచేసి ఇంగ్లీష్‌లో మాట్లాడడం మంచి ఉచ్చరణతో చదవడం, ఉపన్యాసాలు నేర్పించడం, కథలు చెప్పడం, రోల్ ప్లేస్, నాటికలు, అభినయ గేయాలు, డ్రాయింగ్, ఎక్కాలు, జనరల్ నాలెడ్జ్, డ్యాన్స్ తరగతులు మొదలైన అంశాలను ఆహ్లాదకరంగా నేర్పిస్తున్న నిర్వాహకుడు ఎం రాజకమలాకర్‌రెడ్డి, డ్యాన్స్ మాస్టర్ రాజ్‌కుమార్‌ను ప్రోత్సహిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయుడు జాడి ప్రభాకర్‌ను ఎస్ఎంసీ చైర్మన్ ఏవులె ప్రకాష్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్, ప్రధానోపాధ్యాయుడు జాడి ప్రభాకర్, ఎస్ఎంసీ చైర్మన్ ఏవులె ప్రకాష్ పాల్గొన్నారు.

ఇసుక క్వారీని తనిఖీ చేసిన చీఫ్ సెక్యూరిటీ

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని చెన్నూరు ఇసుక క్వారిని మంగళవారం సింగరేణి చీఫ్ సెక్యూరిటీ బి.హనుమంతరావు తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ వద్ద గల రికార్డులను, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. క్వారీ లోపల గల సాండ్ లిఫ్టింగ్ ప్రదేశాలను పరిశీలించి, క్వారీ హద్దులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ విభాగం వారు చేస్తున్న కృషిని అభినందిస్తూ ఇకముందు కూడా సింగరేణి ఆస్తుల పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్స్ మురళీమోహన్, సీనియర్ ఇన్స్‌పెక్టర్ అజీముద్దీన్ పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు అరుదైన అవార్డులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అరుదైన అవార్డులు వరించాయి. 2022 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులను డీజీపీ అంజనీ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు రెండు అవార్డులను అందుకున్నారు. జిల్లా అదనపు ఎస్పీ పరిపాలన ఎస్.శ్రీనివాసరావుకు అతి ఉత్కృష్ట సేవా పథకం, మహిళ ఏఎస్సై దైవశాలకు ఉత్తమ సేవా పతకాలు వరించాయి. ఈ అవార్డులు అందుకున్న అధికారులు ఆదిలాబాద్ జిల్లాలో చేసిన సేవలు, ఉత్తమ ప్రతిభ కనబరిచి, నిరాడంబరమైన సేవలకు అవార్డు అందజేశారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఇరువురు అధికారులను ప్రత్యేకంగా అభినందించారు

బీజేపీ గెలుపుతోనే మార్పు సాధ్యం

నవతెలంగాణ-బెజ్జూర్

బీజేపీ గెలుపుతోనే సిర్పూర్ నియోజకవర్గంలో మార్పు సాధ్యమవుతుందని బీజేపీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండలంలో పల్లెపల్లెకు పాల్వాయి గడపగడపకు బీజేపీ పాదయాత్ర కార్యక్రమం బుధవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. మండలంలోని పోతపెల్లి, కుకుడ, అంబాగట్, మర్తిడి గ్రామాల్లో కొనసాగింది. పాదయాత్ర సందర్భంగా పాల్వాయి హరీష్‌బాబుకు బ్రమ్మరథం పట్టారు. గ్రామాల్లో బీజేపీ జెండాను ఎగరవేసి మాట్లాడారు. బీజేపీతోనే నియోజకవర్గ మార్పు సాధ్యమని తెలిపారు. ఆయన వెంట బీజేపీ మండలాధ్యక్షుడు జాడి దిగంబర్, బీజేపీ నాయకులు బాలకృష్ణ, తాళ్ల రామయ్య, వశీఖాన్, తిరుపతి పాల్గొన్నారు.

ఖైరిగూడ పీఓగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్‌గా సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. శ్రీరాంపూర్ ఏరియా ఆరె-7 గ్రూప్ ఏజెంట్‌గా పనిచేసిన ఆయన బదిలీపై బెల్లంపల్లి ఏరియాకు వచ్చారు. ఈ సందర్భంగా పీఓ సత్యనారాయణ మాట్లాడుతూ ఓసీకి నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా పనిచేయాలన్నారు. అనంతరం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కెహెచ్ఎం గుప్తా, సీఓ ఉమాకాంత్, ఇన్‌చార్జి మేనేజర్ రాజేశ్వర్‌రావు, అదనపు మేనేజర్ మధుసూధన్, డీవైపీఎం నాగుల వేణు, టీబీజీకేయస్ ఫిట్ కార్యదర్శి వెంకటేశం, టీబీజీకేయస్ నాయకులు మారిన వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో జేపీఎస్‌ల నిరసన

- 13వ రోజుకు కార్యదర్శుల సమ్మె

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాలను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారం 13వ రోజుకు చేరుకోగా చెవులో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లు పూర్తయినా ఉద్యోగ భద్రత విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, గత్యంతర లేక సమ్మెబాట పట్టామని వివరించారు.

సమ్మెకు తుడుందెబ్బ మద్దతు

తెలంగాణ రాష్ట్రం వస్తే నిరసనలు ర్యాలీలు, ధర్నాలు, రాస్తా రోకోలు, సమ్మెలు, కొట్లాటలు ఉండవని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జూనియర్ పంచాయతీ కార్యదర్శిలకు ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన గడువు లోగా రెగ్యులరైజ్ చేయకుండా వారిని మభ్యపెట్టి వారితో గొడ్డు చాకిరి చేయిస్తూ వస్తున్నారని ఆదివాసి హక్కుల పోరాట తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు గోడం గణేష్ అన్నారు. కలెక్టరేట్ ఎదుట కార్యదర్శులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని బుధవారం తుడుం దెబ్బ నాయకులు సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ ఇప్పుడు, జేపీఎస్, ఓపిఎస్ కార్యదర్శిలు చేస్తున్న సమ్మెను అణిచివేస్తూన్నారని, విచ్ఛిన్నాం చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూన్నారన్నారు. విధుల్లోకి చేరకపోతే ఉద్యోగం నుండి తొలగిస్తాం అనడం అప్రజాస్వామికమని అన్నారు.

మన ఊరు-మన బడి పనులను వేగవంతం చేయాలి

- ఆసిపాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటి విడతలో ఎంపికైన పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. బుధవారం అధికారులతో మన ఊరు మనబడి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటి విడతలో ఎంపికైన పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాగునీరు, అదనపు తరగతి గదులు, మూత్రశాలలు ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ఇంజనీర్లు, అధికారులు ఎంబీ రికార్డుల నిర్వహణలో పకడ్బందీగా వ్యవహరించాలని, మండల విద్యాధికారులు పురోగతి పనుల సంబంధిత నివేదికను రూపొందించాలని తెలిపారు. మండల విద్యాధికారులు తమ పరిధిలో ప్రతిరోజు మూడు పాఠశాలలను సందర్శించి పనుల పురోగతి పై ఫోటోలను వాట్సప్‌లో పంపించాలని సూచించారు. తదుపరి నిర్వహించే సమావేశానికి వచ్చేటప్పుడు పూర్తిస్థాయి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ రామ్మోహనరావు ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి ఉదయబాబు పాల్గొన్నారు.

మండలంలో పదో తరగతి విద్యార్థుల ప్రతిభ

బెజ్జూర్ : మండలంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలోని ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. బెజ్జూర్ ఆశ్రమ పాఠశాలలో 30 మంది విద్యార్థులకు గాను 27 మంది ఉత్తీర్ణులు కాగా ముగ్గురు ఫెయిలయ్యారు. 90 శాతం పాసైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పార్థిరాం తెలిపారు. సోమిని ఆశ్రమ పాఠశాలలో 23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19 మంది పాసై నలుగురు ఫెయిలైనట్టు తెలిపారు. 83 శాతం ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. కుంటల మానెపెల్లి ఆశ్రమ బాలికల పాఠశాలలో 27 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 18 మంది ఉత్తీర్ణులై 9 మంది ఫెయిలైనట్టు తెలిపారు. పాఠశాలలో 67 శాతం ఉత్తీర్ణులయ్యారు. సలుగుపెల్లి ఆశ్రమ పాఠశాలలో 29 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 21 మంది పాసై 8 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా బెజ్జూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 85 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 59 మంది పాసై 26 మంది ఫెయిలైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ తెలిపారు. 69 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. సలుగుపెల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 40 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది పాసై 10 మంది ఫెయిలైనట్టు, 75 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. బెజ్జూర్ కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయంలో 37 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 21 మంది పాసై 16 మంది ఫెయిలైనట్టు తెలిపారు. బెజ్జూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 8.3 జీపీఏ మార్కులు ఆడే గణేష్, సిడం మహారాణి, ప్రవీణ్‌కు వచ్చినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. గతేడాది కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత పడిపోయినట్టు తెలుస్తుంది. పదో తరగతి పరీక్షల సమయంలో పేపర్ లీకేజీ కారణంగా రిజల్ట్ పడిపోయినట్టు తెలుస్తుంది.

రైతుకు అండగా తెలంగాణ ప్రభుత్వం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే జోగురామన్న స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని చిట్యాలబోరి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆడే ముత్యాలు రైతు కుటుంబానికి రైతు బీమా పథకం ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దురదృష్టవశాత్తూ తనువు చాలించిన రైతుల కుటుంబాలకు సైతం ప్రభుత్వం ఆదుకుంటోందని పేర్కొన్నారు. మార్చిలో రైతు మృతి చెందితే బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ బీమా చెక్కును అందించామని తెలిపారు. అన్నదాతల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. బీమా నగదును అందించడం ద్వార బాధిత కుటుంబానికి భరోసా కల్పించవచ్చని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ రైతు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అదిలాబాద్ ఎంపీపీ గండ్రత్ రమేష్, జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, సర్పంచ్ కుమ్ర లక్ష్మి వసంత్‌రావు, మెట్టు ప్రహ్లాద్, పరమేశ్వర్ పాల్గొన్నారు.



పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన ఎస్ఆర్ విద్యార్థులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పదవ తరగతి ఫలితాల్లో ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్ఆర్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. గోక వంశీధర్ రెడ్డి 10.0, కత్తి రామకృష్ణ 10.0, పుండ్ర ఆదిత్‌రెడ్డి 10.0, అద్ది స్ఫూర్తిరెడ్డి 9.8, అల్లిచెట్టి విఘ్నేశ్వర్ 9.8, ధోని శరణ్య 9.8, జంగిళ్వార్ వైభవి 9.8, కుంట చారిత్రిక 9.8, మాటూరి గిసెల్లె బెణిత 9.8, ఫిరంగి నక్షత్ర 9.8, లోకేష్ ధోని 9.8, మెహెక్ శర్మ 9.8, ప్రణీత జాదవ్ 9.8, సాత్విక్ గట్టు 9.8, 9.0 మార్కులకు పైగా 112 మంది విద్యార్థులు మార్కులు సాధించి వందకు వంద శాతం ఉత్తీర్ణులు అయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాలల చైర్మన్ వరద రెడ్డి, డైరెక్టర్స్ సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్స్ మేరీ సరితా, క్రాంతి కుమార్ అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

విత్తనాలు, ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని గబ్బాయి గ్రామంలో ఏఈఓ శ్రీధర్ రైతులకు విత్తనాలు, ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకంపై బుధవారం అవగాహన కల్పించారు. రైతులు గుర్తు తెలియని వ్యక్తులు తమ గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు అమ్మే ప్రయత్నం చేస్తే దగ్గరలో ఉన్న వ్యవసాయాధికారికి కానీ, పోలీసులకు కానీ సమాచారం అందించాలని సూచించారు. లైసెన్సు కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే రైతులు క్రయవిక్రయాలు జరపాలని, విత్తనాల ప్యాకెట్, సీడ్ బ్యాగుపై కంపెనీ పూర్తి వివరాలతో పాటు బార్ కోడ్, లైసెన్స్ నెంబర్, కంపెనీ అడ్రస్ తదితర అంశాలు తప్పకుండా చూసుకోవాలన్నారు. వాటి గురించి అవగాహన లేకపోతే దగ్గరలో ఉన్న వ్యవసాయాధికారులను సంప్రదించాలని ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



పాలిసెట్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో కొనసాగుతున్న పాలిసెట్ ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల లీడర్‌షిప్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సురేష్‌బాబు సూచించారు. స్థానిక డివిజనల్ రిసోర్స్ సెంటర్‌లో కొనసాగుతున్న ఉచిత శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రం మిగిలిన జిల్లాలలో నిర్వహించేందుకు ప్రేరణగా ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు కూడా మంచి శిక్షణ పొంది భవిష్యత్తును బంగారు బాటగా మలుచుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో 9 జీపీఎ సాధించిన విద్యార్థులకు ఆన్‌లైన్ మెమోలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కటకం మధూకర్, కో కన్వీనర్, మండల విద్యాధికారి భిక్షపతి, ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, మామిడాల శ్రీశైలం, తూడూరు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు మామిడాల తిరుపతయ్య, దుర్గమ్మ, రాజ్‌కమలాకర్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్, వంట సరుకుల అందజేత



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని ముత్తంపేట గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన జెండారె వాగు, జెండారె నాందేవ్‌ల ఇండ్లు పూర్తిగా కాలిపోయాయి. జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ సూచనలతో కౌటాల సీఐ సాదిక్‌పాషా, ఎస్సై ప్రవీన్‌కుమార్ పలువురు దాతల సహకారంతో నిత్యవసర సరుకులు, బియ్యం, దుస్తులు అందజేశారు. బుధవారం కౌటాల సిద్ధార్థ హెచ్‌పీ గ్యాస్ గ్రామీణ్ విత్రప్ డీలర్ దుర్గం జానకిరావ్ ఇరు కుటుంబాలకు రెండు గ్యాస్ సిలిండర్‌లు, స్టవ్‌లు, రెగ్యులేటర్, పైపు, సిర్పూర్(టి) హెచ్‌పీ గ్యాస్ డీలర్ కుర్షిద్ హుస్సేన్ 50 కిలోల బియ్యం, వంట సరుకులు, శిర్షా గ్రామానికి చెందిన ఎగ్గె బీరయ్య 50 కిలోల బియ్యం సాయంగా ఇవ్వగా సీఐ సాదిక్‌పాషా, ఎస్సై ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బాధితులకు అందజేశారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారికి దాతలు మంచి మనసుతో ఆదుకోవడం ఎంతో సంతోషకరమని, మరింత మంది దాతలు ముందుకొచ్చి వారిని ఆదుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట సర్పంచ్‌లు ఆదె శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వసంత్‌రావు ఉన్నారు.

పదిలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కౌటాల

పదో తరగతి ఫలితాల్లో కౌటాల మండలంలోని గుండాయిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎలుములె కూనాల్ ప్రతిభ చాటాడు. బుధవారం వెలువడిన ఫలితాల్లో కూనాల్‌కు 8.5 జీపీఎ సాధించారు. మండలవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో జడ్పీహెచ్ఎస్ కౌటాలలో 104 మందికిగాను 57 మంది, జడ్పీహెచ్ఎస్ ముత్తంపేటలో 26 మందికిగాను 18 మంది, జడ్పీహెచ్ఎస్ గుండాయిపేట్‌లో 26 మందికిగాను 12 మంది, జడ్పీహెచ్ఎస్ బోదంపెల్లిలో 10 మందికిగాను ఐదుగురు, కేజీబీవీ కౌటాలలో 31 మందికిగాను 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలకేంద్రానికి చెందిన ఓ ప్రయివేటు పాఠశాలలో చదివిన బండి వినయ్‌చంద్ర 9.8 జీపీఎ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.

పదిలో 84 శాతం పాస్

- గురుకులంలో 96శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-హాజీపూర్

పది పరీక్షల ఫలితాల్లో మంచిర్యాల జిల్లాలో 84 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 10076 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 8552 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. 1524 మంది ఫెయిల్ అయ్యారు. ఇందులో బాలురు 82 శాతం మంది, బాలికలు 87 శాతం మంది పాస్ అయ్యారు.

క్రీడాపోటీలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని గోలేటిలోని శ్రీ భీమన్న మైదానంలో ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ జుమ్డి సౌందర్య ఆనంద్ కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులకు ఆమె సూచనలు చేశారు. 16 ఏండ్ల 36 ఏండ్ల వయసున్న యువత క్రీడల్లో పాల్గొనవచ్చని తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, ఖోఖో ఆటలు ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ నెల 14వ తేదీలోపు ఎంపీడీఓ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎఈఓ వెంకటేశ్వర స్వామి, ఎంపీఓ అమ్జత్ పాషా పాల్గొన్నారు.

మునిపల్లిలో స్వామిజీలకు సన్మానం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని మునిపల్లె గ్రామంలో బుధవారం నిర్మల్ మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా మునిపల్లి గ్రామంలోని మహేశ్వర నంద గిరి స్వామీ భక్త సమాజ 6వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామీజీలను సన్మానించారు. అనంతరం స్వామీజీల ఆశీర్వచనం పొందారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవార్చుకోవాలని ఏలేటి అన్నారు.

ఓటర్ జాబితాపై క్షేత్రస్థాయి పరిశీలన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని ఓటరు జాబితాపై తహసీల్దార్ రామ్మోహనరావు సిబ్బందితో కలిసి ఇంటింటి సర్వే చేస్తూ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే ఇంటి నెంబర్‌పై 6 కంటే ఎక్కువగా ఓట్లు ఉండకూడదన్నారు. ప్రతి ఇంటికి తప్పనిసరిగా నీటి పన్ను రసీదు, విద్యుత్ బిల్లు రసీదు, ఉంచుకోవాలన్నారు. సవరణలు ఏమైనా చేయాల్సివస్తే ఫారం 30 నింపి తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పోచయ్య, రామ్ లాల్, ఆర్ఐ రాజేష్ పాల్గొన్నారు.